GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 15-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



9లో

# మకర జ్యోతి దర్శనం మహాభాగ్యం

### అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు

**ఆదిలాబాద్ :** శ్రీ అయ్యప్ప స్వామి సాక్షాత్ మకర జ్యోతి రూపంలో దర్శ నం ఇవ్వడం, ఆ మకర జ్యోతి ని మనం దర్శించుకోవడం మ హా భాగ్యమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు. అయ్యప్ప దీక్ష భక్తుల కోసం దర్శనమిచ్చే మకర జ్యో తి దర్శనాన్ని అయ్యప్ప స్వా మి ఆలయంలో ఎమ్మెల్యే బుధ వారం తిలకించారు

# సరస్వతి అంత్య పుష్కరాలకు ముందస్తు ఏర్పాట్లు

5లో

- కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటన
- సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం
- అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



### ఆనందాలతో మొదలైన సం క్రాంతి పండుగ వేడుకలు

### విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే అనిల్

### ఎల్లప్పుడూ ఇలాగే కలిసి కట్టుగా ఉండాలి

నెరడిగొండ మండలంలోని రా జుర గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో ని ర్వహించిన మొగ్గుల పోటీలు ముగిశాయి. గ్రామంలోని యు వతీలు, చిన్నారులు ఎంతో సంతోషంగా పాల్గొని అందమై న ముగ్గులు వేసి ఆకట్టుకున్నా రు. ముగ్గులు పరిశీలించిన బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మొ దటి బహుమతి రాథోడ్ ప్రియ, రెండవ బహుమతి మధుమి త, మూడవ బహుమతి రాధిక లకు కుటుంబ సమేతంగా కలి సి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అం దజేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఎల్లప్పుడూ గ్రామ మంతా కలిసికట్టుగా పండుగ లు జరుపుకోవాలని, ఎంతో చ క్కగా యువతులు ముగ్గుల పోటీల్లో హాజరుకావడం సం తోషంగా ఉందన్నారు. ఈ కా ర్యక్రమంలో మాజీ ఎంపీపీ జా దవ్ గణేష్, సర్పంచులు సరో జి, జాదవ్ సునీత రమేష్, స వాయిరాం, జాదవ్ ధన్ రాజ్, రాహుల్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఖండించిన టీడబ్ల్యూజేఎఫ్

**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్) :** ఎన్టీవీ మీడియాలో ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై ప్రసారమైన కథనంపై ఎటువంటి విచారణ చేయకుండా, ముందస్తు నోటీసు ఇవ్వకుండా సిట్ పోలీసులు ఓ ముగ్గురు సీనియర్ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఎన్టీవీలో వచ్చిన కథనానికి జర్నలిస్టులు దొంతు రమేశ్, పరిపూర్ణ చారి, సుధీర్ లను బాధ్యులను చేస్తూ 'సిట్ల పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నేరుగా అరెస్టు చేయడం దారుణమని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే కథనాలకు ఆ సంస్థ ఎడిటర్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లతో పాటు సంస్థ యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని, కానీ ఆ సంస్థలో పని చేసే జర్నలిస్టులను, ఇతర ఉద్యోగులను బాధ్యులను చేసి అరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తమది ప్రజా ప్రభుత్వమని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన ప్రభుత్వంలోని అధికారులు అనుసరిస్తున్న విధానంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిజంలో మూడు దశాబ్దాలుగా పని చేస్తున్న ఈ ముగ్గురు జర్నలిస్టులపై కేసులు నమోదు చేయటం వెనుక కుట్ర ఉన్నట్లు కనిపిస్తోందని, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడే సదరు జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలోనూ ముందుండి పోరాటం చేశారని తెలిపారు.

జర్నలిజం వృత్తిలో అనేక మంది జర్నలిస్టులు బహుజన వర్గాలకు చెందినవారని, సరైన వేతనాలు లేకపోయినా ...వృత్తి పట్ల ఆసక్తితో యాజమాన్యాలు చెప్పినట్లు పని చేయాల్సివస్తుందని అన్నారు. బలహీనవర్గానికి చెందిన ఈ ముగ్గురు జర్నలిస్టులను సిట్ అధికారులు అరెస్టు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని మామిడి సోమయ్య ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, సిట్ పర్యవేక్షణాధికారి సజ్జనార్ కు విజ్ఞప్తి చేశారు. బాధ్యులైన యాజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా అమాయక జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైందికాదని, ఈ అక్రమ అరెస్టులు ఇతర జర్నలిస్టులను భయపెట్టేందుకు చేస్తున్న చర్యలని అన్నారు.

# మృతుని కుటుంబానికి సుధీర్ ఆర్థిక సహాయం

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన, ఎడ్ల సురేష్(32) గత మూడు రోజుల క్రితం, అనారోగ్యంతో మరణించారు. మృతుడికి భార్య, ఎనిమిది సంవత్సరాల కుమారుడు, వృద్ధ తల్లి ఉన్నారు. మొదటి నుండే వీరిది పేద కుటుంబం కావడంతో, సురేష్ మరణం ఆ కుటుంబాన్ని అజ్ఞాతంలోకి నెట్టివేసింది.. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగోని సుదీర్ యాదవ్, వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మృతుడి కుమారుడి విద్యకు తన వంతు, సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం మృతుడి చిత్ర పటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలను, ఆర్థిక సహాయంగా అందించారు. ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని వారికి



సూచించారు. ఈ కార్యక్రమంలో డిజే వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు, రవి, పిల్లి వెంకటయ్య, పోలె రామస్వామి, తదితరులు ఉన్నారు.

# ఆదర్శంగా నిలిచిన వట్టిపల్లి యువత..



**మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత..**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మృతుడి కుటుంబానికి ఆసరాగా నిలుస్తూ, వట్టిపల్లి యువత ఆదర్శంగా నిలిచారు. మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన, ఎడ్ల సురేష్ గత మూడు రోజుల క్రితం, అనారోగ్య సమస్యతో మరణించారు. మృతుడికి ఎనిమిది సంవత్సరాల కుమారుడు, భార్య, తల్లి ఉన్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న, గ్రామ యువత వారి కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామంలో సేవా కార్యక్రమాలు చెయ్యాలని, ఏకమైన శ్రీ రామలింగేశ్వర యువజన సంఘం(497/2014) ద్వారా, యువత ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సిరసవాడ రమేష్, ఉప్పు మహేష్, మామిడి శ్రీనివాస్, బత్తుల శంకర్, బొమ్మిడి జితేందర్, జాల రవి, సిరసవాడ రాంబాబు, మామిడి రవీందర్, మామిడి కమలాకర్, లెంకలపల్లి సురేష్, నీల రమేష్, కొంపల్లి నరేష్, నాగిల్ల సుమన్, గాధగొని శ్రీకాంత్, సిరికొండ సాయి, సిరికొండ మహేష్, మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు, వార్డు మెంబర్లు, మొగుతాల ముత్యాలు, లింగస్వామి, ఎడ్ల రవి, గ్రామస్తులు పోలె రామస్వామి, ఎడ్ల నర్సింహా, పల్లెటి మహేష్, పిల్లి వెంకటయ్య, పల్లయ్య, పల్లెటి నరేష్ పాల్గొన్నారు.



# ఘనంగా జర్నలిస్ట్ ఎండీ యాసీన్ జన్మదిన వేడుకలు

**?శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మన తెలంగాణ కొండాపూర్ రిపోర్టర్ ఎండీ యాసీన్ జన్మదిన వేడుకలు బుధవారం శేరిలింగంపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు ఎండీ జహంగీర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ?ఈ సందర్భంగా ఎండీ యాసీన్ కేక్ కట్ చేసి తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎండీ జహంగీర్ మాట్లాడుతూ.. జర్నలిస్టుగా యాసీన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో సీనియర్ జర్నలిస్ట్ బస్వారాజ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్ట్ మిత్రులు మరియు అభిమానులు పాల్గొన్నారు. వారందరూ యాసీన్ కు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ?యాసీన్ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వి నరసింహ

**చౌటుప్పల్.జనవరి14. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం, ధర్మోజీగూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ బుధవారం భోగి పండుగను పురస్కరించుకొని ధర్మోజి గూడెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగి పండుగ భోగభాగ్యాలు తీసుకురావాలని.. ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు సరికొత్త విజయాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ప్రజల కష్టాలన్నీ తీరిపోయి సిరిసంపదలతో భోగభాగ్యాలతో తులతూగాలన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సీఎం సహాయ నిధుల నుండి మంజూరైన చెక్కుల పంపిణీ

**పంపిణీ చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల క్రిష్ణ గౌడ్, నవీన్ కుమార్**

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 14:**ముఖ్యమంత్రి సహాయ నిధులు నుండి మంజూరు అయిన (140000/-)ఒక లక్ష నలభై వేల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన లక్ష్మాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల క్రిష్ణ గౌడ్, నవీన్ కుమార్.శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో మంజూరు అయిన చెక్కులను బాధితులు ఎరుకల సుధాకర్, భీమగాని లింగస్వామి,బెక్కంటి యాదయ్య,తోర్పునూరి అచ్చయ్యలకు ఇచ్చిన గ్రామ వార్డు సభ్యులు నీల అయిలయ్య, రేగులగడ్డ నరేష్,వేముల పాపులు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాట్లాడుతూ పేదలకు ఏ ఆపద సమయంలో ప్రభుత్వంతో పని పడ్డ పార్టీలు కులాలు చూడకుండా తప్పకుండా వారికి అండగా ఉంటాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు బత్తుల



యాదయ్య,దశరథ,నీల నరసింహ,పిట్టల సత్తయ్య, దోశీతరబోయిన వెంకన్న,మెండే కొండలు,మెండే కృష్ణ,బత్తుల మల్లేశ్,నీల యాదయ్య,మద్దెగళ్ళ రాములు,దాసరి మల్లేశ్,బత్తుల రమేష్,కొమ్ము నరసింహా,నాలికే నిరంజన్,యూత్ నాయకులు కలిమెర రాజు,టి నరేష్,మద్దెగళ్ళ వెంకన్న,బజ్జూరు సురేష్,బత్తుల వెంకన్న, ఉప్పలయ్య,కిట్టు, దేవేందర్,సాయి,మచ్చి ,ప్రవీణ్, చింటు,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిటీ హాల్‌ను పంచాయతీ కార్యాలయంగా మార్చొద్దు:

**సర్పంచికి బీసీ నాయకుల వినతి**

**ఆలేరు, జనవరి 14(క్రైమ్ మిర్రర్)** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలోని బీసీ కమిటీ హాల్‌ను గ్రామ పంచాయతీ కార్యాలయంగా మార్చే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని కోరుతూ గ్రామ బీసీ సంఘాల నాయకులు బుధవారం సర్పంచ్ గ్యార కవిత సంపత్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా బీసీ సామాజిక వర్గాల సమావేశాలకు, విద్యార్థుల చదువులకు ఈ కమిటీ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయానికి ఇతర ప్రత్యామ్నాయ స్థలాలు ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా బీసీల సామాజిక భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని అనుకోవడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల వెనుకబడిన వర్గాల ప్రజలు తమ సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వేదిక లేకుండా పోతుందని, ఇది బీసీల మనోభావాలను దెబ్బతీయడమేనని వారు పేర్కొన్నారు. ఒకవేళ బలవంతంగా భవనాన్ని మార్చాలని చూస్తే



గ్రామస్థులందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు ఉదరి రాములు, మాజీ వార్డ్ మెంబర్ చింతకింది మల్లేష్, మైల శ్రీశైలం, లక్ష్మయ్య, పుట్ట పవన్, గంగాధరి సుధీర్ కుమార్, బొడ్డు సత్తయ్య, బండి శ్రీనివాస్, బొడ్డు మహేందర్, బొప్పాపురం వెంకటేష్, మైల ఆంజనేయులు, పిల్లిట్ల శేషాద్రి, పుట్ట సురేష్, భయ్యా వెంకటేష్, మైల నాగరాజ్, ఆలేటి సాగర్, మైల సంపత్,యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) జనవరి 14:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు పంజాల ఐలయ్య గౌడ్ మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎలిమినేటి వెంకటేష్ (మాస్)తల్లి ఎలిమినేటి లక్ష్మి గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందినారు.బుధవారం రోజు దశదినకర్మ సందర్భంగా వారివారి కుటుంబ సభ్యులకు



ఆత్మకూరు(ఎం)గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పరామర్శించి తమ వంతుగా ఒక్కొక్కరికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,వార్డు మెంబర్లు గడ్డం సతీష్ గౌడ్,రాగటి మత్స్యగిరి గౌడ్,అఖిలపక్ష నాయకులు సోలిపురం అరుణ, గజరాజు కాశీనాథ్,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్,గుండె గాని సత్తయ్య గౌడ్, అబ్బ సాయిలు,బండారి సత్యనారాయణ,ఎండి అజీమ్, గర్దాసు లింగయ్య,నాతి స్వామి గౌడ్,రంగ సత్యనారాయణ గౌడ్, నాతి రాజు గౌడ్,మాద సత్తయ్య గౌడ్,బూడిద వెంకటేష్ గౌడ్,గట్టు శంకర్,ఎండి అహ్మద్,పంజాల రాజు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# మృతురాలు కన్నెబోయిన లక్ష్మమ్మ పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించిన గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గనగానీ మల్లేశం గౌడ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) జనవరి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు కన్నెబోయిన సత్యనారాయణ యాదవ్ తల్లి లక్ష్మమ్మ బుధవారం రోజున మరణించడంతో ఆమె పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించిన గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గనగానిమల్లేశం గౌడ్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల యాదగిరి యాదవ్,నాగుల రవి యాదవ్,మాజీ ఉపసర్పంచ్ కోలా ఐలయ్య గౌడ్,నాగుల ప్రభాకర్ యాదవ్,కోల మల్లయ్య గౌడ్, నాగుల నరసయ్య యాదవ్, చిట్టిరెడ్డి మల్లారెడ్డి,తాళ్లపల్లి రాములు గౌడ్,నాగుల సుధాకర్ యాదవ్,నాగుల వెంకటనారాయణ యాదవ్, కన్నెబోయిన దశరథ యాదవ్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతులకు వ్యవసాయ అనుబంధ సబ్సిడీ పనిముట్ల పంపిణి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 14:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీ వ్యవసాయ పనిముట్లను పంపిణి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతుల నుండి స్వీకరించిన సబ్సిడీ పనిముట్ల దరఖాస్తుల నుండి ఎంపికైన రైతులకు మంగళ వారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిల చేతుల మీదుగా ఎంపికైన నియోజక వర్గ రైతు సోదరులకు సబ్సిడీ వ్యవసాయ పరికరాలను పంపిణి చేయడం జరిగింది కాగా నేడు మండల కేంద్రంలో ఎంపికైన రైతులు రచ్చ సంయుక్త శంకర్, వేముల గణేష్,మజ్జిగ రవీందర్, శ్రీను,మరాటి శివ,నరాల బుచ్చి రెడ్డి,నాగం పద్మా యాది రెడ్డి,కోరె అశోక్,గట్టు కృష్ణవేణిలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సబ్సిడీ వ్యవసాయ పనిముట్లను అందచేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తాజామాజీ ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,మాజీ ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,నాయకులు లోడి రాములు,ఎద్దు వెంకటేశ్వర్లు, రంగ స్వామి,లోడి శ్రీశైలం, కొండపల్లి ముత్యాలు,ఎలగందుల సైదులు,రంగ శ్రీను,నోముల యాదగిరి,ఉగ్గే నరేష్,బూడిద శేఖర్,కూరెళ్ల అనిల్,అబ్దుల్ మజీద్,గట్టు శేఖర్,తవిటి రాజు, చిత్తర్ల అనిల్,గడ్డం హరీష్, విద్యాసాగర్,క్రాంతి,లక్ష్మణ్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.



## గృహ జ్యోతి' పథకం పేదలకు ఒక వరం:సర్పంచ్ గుంట అనిత-హన్మాన్లు

**పిల్లం క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం(200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు)లబ్ధిదారులకు సంక్రాంతి పండుగ కానుకగా ప్రభుత్వం శుభాకాంక్షలు పత్రాలు అందజేస్తుంది.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పిల్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ గుంట అనిత-హన్మాన్లు,ఉప సర్పంచ్ మండడి శ్రీధర్ రెడ్డి,విద్యుత్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులకు ఈ పాత్రలను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుంట అనిత-హన్మాన్లు మాట్లాడుతూ....గృహ జ్యోతి పథకం పేదలకు ఒక వరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగారంగనాథ స్వామి కళ్యాణోత్సవం




**తుర్కపల్లి, జనవరి 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గ్రామం వెంకటాపురంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రాహ్మణులు వేద మంత్రంతో చరణాలతో రంగనాథస్వామివారి కళ్యాణోత్సవం కళ్యాణతతంను కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ కర్రే కరుణాకర్ మాధవి. వెంకటాపురం గ్రామ వార్డు సభ్యులు. గ్రామస్తులు, మండలంలో వివిధ గ్రామాల యువకులు, బోయిని నాగరాజు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీబాలాజీ రామకృష్ణ కళ్యాణ పత్రిక ఆవిష్కరణ

**చౌటుప్పల్.జనవరి 14. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ వలిగొండ రోడ్ లోని శ్రీఅలివేలు,పద్మావతి సమేత శ్రీబాలాజీ రామకృష్ణ వెంకటేశ్వర స్వామి వార్ల రజతోత్సవం కళ్యాణ పత్రికను ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిళ్ళ రామచంద్రం మాట్లాడుతూ...స్వామి వారి దయతో రజతోత్సవ కళ్యాణం అంగరంగ ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యామ్, ఉప్పుగుల శ్రీను,చింతల దామోదర్ రెడ్డి,బత్తుల శ్రీశైలం,గుజ్జుల సురేందర్ రెడ్డి, భాస్కర్ గుప్తా, లింగస్వామి,కాసుల వెంకటేష్,తొర్పునూరి మల్లేష్, పర్వతాలు, గణేష్, నకరకంటి శ్రీశైలం, ఊదరి మారయ్య, యాదయ్య,చేవగోని మహేష్, గంగిరెడ్డి నాగలక్ష్మి, కర్ణి శేఖర్,గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అర్చకులు సంతోష్ లు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామంలో బుధవారం రోజున కీర్తిశేషులు కట్టెకోలా సత్తెమ్మ ఐలయ్య గౌడ్ స్మారకార్థం అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడలను స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో కబడ్డీ,వాలీబాల్, రంగోలి పోటీలను ప్రారంభోత్సవం కార్యక్రమంలో సర్పంచ్ కట్టెకోల సుశీల హనుమంతు గౌడ్,ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,మాజీ సర్పంచ్ కోడిమాల యాదగిరి గౌడ్,రాగటి యాదగిరి గౌడ్ ,జక్క రాఘవరెడ్డి, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షుడు విజయ్ మరియు పాలకవర్గం, పాల సెంటర్ చైర్మన్ కందడి దశరథ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కందడి అనంతరెడ్డి,శివాలయం గుడి చైర్మన్ మురారిశెట్టి సురేష్, కటికోల అబ్బ సాయిలు గౌడ్, కట్టెకోల బిక్షపతి గౌడ్,కట్టెకోల రమేష్ ,మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ బొడిగె వెంకటయ్య,బావన ఋషి, కాంగ్రెస్ యువజన నాయకులు కట్టెకోల రాము గౌడ్,సురేందర్ గౌడ్,రవి గౌడ్ ,సయ్యద్ జహంగీర్, యువజన నాయకులు కోలా ముత్యాలు ,పలసం నరసయ్య, కోల భాస్కర్ సిఐ,కోల సోమేష్ జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి రైతుల జీవితాల్లో కాంతిని నింపాలి




**క్రైమ్ మిర్రర్,మంగపేట:** సంక్రాంతి పండుగ రైతుల జీవితాల్లో కొత్త కాంతిని నింపాలని ఆ దిశగా ప్రభుత్వాల సహకారం, ప్రకృతి కరుణ ఉండాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా వివేక ఎఫ్పిఓ , వికాస్ అగ్రి ఫౌండేషన్ మరియు వికాస్ ఫర్టిలైజర్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు రామ్ రాజ్ పట్టు వస్త్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం వ్యవసాయ రంగానికి ప్రతీకగా రైతులు భావిస్తారని,తమ సంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా రైతుల కోసం ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని ఈ సంవత్సరం ఎంపిక చేసిన తొంబై మంది రైతులకు పట్టు వస్త్రాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు.తమ సంఘం పరిధిలోని రైతులందరికీ ఉచిత ప్రమాద బీమా పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు.అనంతరం గ్రామంలోని రైతులు సాంబశివరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాల కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, కటుకూరు శేషయ్య, ధూళిపాల బాలకృష్ణ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్. మైనుద్దీన్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్, ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న, జిల్లా పేసా కమిటీ అధ్యక్షుడు దబ్బుల ముత్యాలరావు రైతులు దొడ్డ భాస్కర్, రమేష్, కృష్ణారెడ్డి, పెండ్యాల హరి కృష్ణ, వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు చెట్టుపల్లి తిరుపతిరావు,జడ్డి పూర్ణ ప్రసాద్, నేలపట్ల శేషారెడ్డి స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని పెద్ద కాపర్తి గ్రామంలో రామన్నపేట రోడ్డు ఆవరణలో సంక్రాంతి సంబరాలను విద్యా కమిటీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ఆవరణ ముందు భోగి మంటలు వెలిగించారు. హరిహర పుత్ర భజన మండలి సభ్యులు తెల్లవారుజామున గ్రామ సంకీర్తన, హేమంత రుతువు పుష్య మాసం కృష్ణపక్షం పురస్కరించుకొని సంక్రాంతి సందర్భంగా ..భోగి మంటలు వేసి భక్తి పాటలు పాడుతూ ఆలరించారు. దక్షిణ యానంలో పడిన కష్టాలను ,బాధలను అగ్ని దేవుడు ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు ఈ భోగి మంటలు , సామాజిక సమైక్యతకు, జీవన సంస్కృతికి ప్రతిబింబమైన సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో వెలుగు నింపాలని కాలంలో తీసుకొచ్చే మార్పులకు అనుగుణంగా మన జీవితాలలో పాత ఆలోచన తుడిచేసి కొత్త ఆలోచనలతో ముందుకు వెళుతూ, పల్లె పల్లెనా ఎగిసిపడే భోగి మంటలతో ప్రతి ఒక్కరి జీవితలలో సకల భోగభాగ్యాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటూ, భోగి, సంక్రాంతి ,కనుమ పండగలను సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా కుటుంబ సమేతంగా సంబరంగా జరుపుకోవాలని ఇంటింటా ఆనందాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు... ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, నీలకంఠం లింగస్వామి, ఓర్సు శ్రీను, మోర ధనుంజయ్,ఏర్పుల కృష్ణ, , ఏర్పుల వెంకన్న, గుండెబోయిన నరసింహ,ఏర్పుల రవి, గుండెబోయిన శంకర్, ఊట్కూరి రమేష్, నీలకంఠం కిష్టయ్య, ఏర్పుల వెంకటేశం, ఓర్సు రాములు, ఏర్పుల నరసింహ, ఓర్సుకృష్ణ, బడే వసంత, కాటం రాములు,తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**చౌటుప్పల్.జనవరి 14. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ లో 16వ వార్డు చెరుకు బావి కాలనీ,తంగేడు పెల్లి కాలనీలలో అఖిల భారత మహిళా సంఘం, డివైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ, చౌటుప్పల్ మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా హాజరై మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని రాజకీయంగా, ఆర్థికంగా పురుషులతో పాటు సమానంగా ఎదగాలని అన్నారు. మహిళలు పోరాడే హక్కు, ఉద్యోగం చేసే హక్కు ప్రభుత్వం కల్పిస్తుందని హక్కుల సాధన కోసం పోరాటంలో మహిళలు ముందుండాలని కోరారు. ఏ ఉద్యమమైన మహిళలు ముందున్నప్పుడే సాధించుకున్నామని గుర్తు చేశారు. దేశంలో మనువాదం మహిళా హక్కులను అణిచివేస్తుందని తెలిపారు. మనువాదం వ్యతిరేకంగా మహిళలు ముందుండి పోరాడాల్సిన సమయం వచ్చిందని రాజకీయంగా మహిళలు రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపి ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు బండారు నరసింహ, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు



బత్తుల దాసు, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు బత్తుల జయమ్మ,డివైఎఫ్ఐ నాయకులు దాసరి శివ, ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దాసరి ప్రకాష్, నాయకులు సిలువేరు జంగయ్య,చీకూరి ఈ దయ, కొంగరి కనకయ్య, బొడ్డు రాజు,రాములు, పంతంగి సోమరాజ్, వీరమల్ల యాదయ్య, యాదమ్మ,సంధ్య,ఎల్లంకి సైదులు,బండారు విక్రమ్, నాగమణి, వెన్నెల,ధనమ్మ, మహిళలు పాల్గొన్నారు.



## శ్రీబాలాజీ రామకృష్ణ కళ్యాణ పత్రిక ఆవిష్కరణ

**చౌటుప్పల్.జనవరి 14. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ వలిగొండ రోడ్ లోని శ్రీఅలివేలు,పద్మావతి సమేత శ్రీబాలాజీ రామకృష్ణ వెంకటేశ్వర స్వామి వార్ల రజతోత్సవం కళ్యాణ పత్రికను ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిళ్ళ రామచంద్రం మాట్లాడుతూ...స్వామి వారి దయతో రజతోత్సవ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. భక్తులు కల్యాణానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,ఊదరి శ్యామ్,ఉష్కగుల శ్రీను,చింతల దామోదర్ రెడ్డి,బత్తుల శ్రీశైలం,గుజ్జుల సురేందర్ రెడ్డి,మంచికంటి భాస్కర్ గుప్తా,ఆరుట్ల లింగస్వామి, కాసుల వెంకటేష్,తొర్పునూరి మల్లేష్,నల్ల పర్వతాలు, గణేష్, నకరకంటి శ్రీశైలం,ఊదరి మారయ్య, యాదయ్య,చేవగోని మహేష్,గంగిరెడ్డి నాగలక్ష్మి,జక్కర్తి శేఖర్,గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అర్చకులు సంతోష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదాదేవి రంగ నాయకస్వామి కళ్యాణ మహోత్సవం

**-ఉప ప్రధానార్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో**



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో బుధవారం ఉదయం పనకంటి ఫణీంద్ర శర్మ ఉప ప్రధానార్చకులు మరియు అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ గోదా దేవి రంగ నాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. అనంతరం కాలేశ్వరం గ్రామ మహిళలు భక్తులు ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది. పాల్గొన్న మహిళలకు ప్రథమ బహుమతిగా గుండోజు మౌనిక, ద్వితీయ బహుమతిగా దూది వర్షిత, తృతీయ బహుమతిగా సౌందర్య, మరియు పోటీలో పాల్గొన్న మహిళలందరికి కూడా బహుమతుల ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య సలహాదారు గోవిందహరి ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్ మహేష్, కాలేశ్వరం గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, కాలేశ్వరం గ్రామస్తులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# సరస్వతి అంత్య పుష్కరాలకు ముందస్తు ఏర్పాట్లు



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి అంత్యపుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం దేవాలయ ఈఓ కార్యాలయంలో పోలీస్, రెవెన్యూ, దేవాదాయ, ఆర్కిటెక్చర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి సరస్వతి అంత్యపుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన సరస్వతి ఆది పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని, అంత్య పుష్కరాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత పుష్కరాలలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. సరస్వతి అంత్యపుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 30.16 కోట్ల నిధులను మంజూరు చేసిందని, ఇందులో రూ. 16 కోట్లతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలు పంపించాలని, ఫిబ్రవరి మొదటి వారంలోపే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కాళేశ్వరం మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా శాశ్వత పనులు చేపట్టాలని, పుష్కరాల సమయంలో భక్తుల రాకపోకలు, భద్రత, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కాళేశ్వరానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

సరస్వతి అంత్యపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరపున ప్ పటిష్టమైన బందోబస్తు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల పార్కింగ్, భక్తుల భద్రత వంటి అంశాలపై ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక రహదారి మార్గాలను పరిశీలిస్తున్నామని, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాహనాల పార్కింగ్ సమస్యలు నివారించేందుకు మల్టీ లెవల్ పార్కింగ్ స్థలాలను గుర్తించామని, ప్రైవేట్ వాహనాల నియంత్రణకు డ్రాప్ గేట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ధార్మిక సలహాదారు గోవింద హరి మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాలను ఆది పుష్కరాల మాదిరిగానే అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అంత్యపుష్కరాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న దేవాదాయ శాఖ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాళేశ్వరం క్షేత్రానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేలా త్వరలోనే “కాళేశ్వర ఖండం” అనే పుస్తకాన్ని విడుదల చేస్తామని తెలిపారు. పీఠాధిపతులు, హారతి, ఇతర తాత్కాలిక ఏర్పాట్ల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. అంత్యపుష్కరాలకు వచ్చే భక్తులకు గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మాయం సింగ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన: డీఎస్పీ శివరాం రెడ్డి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను నల్లగొండ జిల్లా డీఎస్పీ శివరాం రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శరీరానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో క్రీడా పోటీల నిర్వహణ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, వార్డ్ మెంబర్ నాతి కిరణ్ , డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్ మాజీ ఎంపిటిసి లు అరూరి



శ్రీను, నేలికంటి నర్సింహా, నాయకులు నాతి వెంకటరమయ్య దేశబోయిన లింగస్వామి,సూరకంటి మోహన్ రెడ్డి, దేశబోయిన నర్సింహా, బొంతల సాయి ప్రసాద్ రెడ్డి, బొడ్డుపల్లి శ్రీను,గోలి సాయికిరణ్, కునూరు గణేష్ , శ్రీశాంత్,అరూరి పవన్ , అరూరి నర్సింహా, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# అల్లందేవిచెర్వు ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసిన ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 14(క్రైమ్ మిర్రర్):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రచారంలో భాగంగా అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ తరపున ప్రచారం చేసిన ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ నాటి ప్రచారంలో భాగంగా అల్లందేవిచెర్వు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల భవనము కేవలం ఒకే ఒక గది ఉండడం వలన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఈ ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లల్ని పంపించడానికి నిరాకరిస్తున్నారని సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లగానే ఆరోజు ప్రచారంలో భాగంగా మాట్లాడిన ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్, సర్పంచ్ ఎన్నికలలో అల్లందేవి చెర్వు గ్రామంలో సుర్వి సౌజన్య రాజు గౌడ్ ని గెలిపించినట్లయితే గెలిచిన నెల రోజుల లోపలనే స్కూల్ బిల్డింగ్ కు శంకుస్థాపన చేస్తానని మాట ఇచ్చారు,మాట ఇచ్చిన ప్రకారమే నేడు అల్లందేవిచెరువు గ్రామ ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసి మాట నిలబెట్టుకున్నారు ఈ ఎల్వి భాస్కర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని ఆ ప్రభుత్వ పాఠశాలలో వసతులు లేక కూడా ప్రజలు ప్రభుత్వ పాఠశాలకు పంపించకుండా అప్పులు చేసి మరీ ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపించే దుస్థితి నెలకొన్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ నా దృష్టికి ఈ సమస్యను తీసుకురావడం నాకు చాలా ఆనందంగా ఉంది,పేద విద్యార్థులకు చదివించే అవకాశం నాకు రావడం నేను అదృష్టంగా భావిస్తున్నాను ఈ స్కూల్ బిల్డింగు పూర్తి అవ్వగానే అల్లందేవిచెరువు, నాగవారిగూడెం,గొల్లగూడెం గ్రామాల ప్రజలు తమ పిల్లల్ని ప్రభుత్వ స్కూలుకు పంపించాలని ప్రైవేట్ స్కూల్లకు దీటుగా ఇక్కడ విద్యను అందించే బాధ్యత ఈ గ్రామ సర్పంచ్, ఎంఈఓ శ్రీనివాసులు చూసుకోవాలని ఈ సందర్భంగా ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ ఎంఈఓ శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన అల్లందేవిచెరువు గ్రామ ఉపసర్పంచ్ ముక్కర్ల కవిత స్వామి యాదవ్ చిమిర్యాల గ్రామ సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్ లింగవారిగూడెం గ్రామ సర్పంచ్ కత్తుల వాసు అల్లం దేవి చెరువు గ్రామ వార్డు సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్,సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్,సుర్వి వినోద్ కుమార్ గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్,పుట్టపాక ఉపసర్పంచ్ కిరణ్, సర్వేల్ గ్రామ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్,గుజ్జ ఉపసర్పంచ్ ఎలిజాల శీను,బిజెపి మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి సురేష్ గౌడ్,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల రాజేష్,సిపిఎం మండల నాయకులు గుండు జంగయ్య గౌడ్,కారోబార్ అంతటి నాగరాజుగౌడ్ సిబ్బంది ఏర్పుల నాగేష్ వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు, మహిళలు,విద్యార్థుల తల్లిదండ్రులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గంగారెద్దుల విన్యాసాలతో కిక్కిరిసిన శిల్పారామం....

**శిల్పారామం లో సందర్శకులను ఆకట్టుకుంటున్న సంక్రాంతి సంబరాలు...**

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, బుడబుక్కల, జంగమదేవరుల , ఎరుకలసాని, పిట్టలదొర మొదలైన వారి జానపద కళారూపాలు అన్నీ శిల్పారామం లో కొలువుతీరి ఉన్నారు. సందర్శకులు కళారూపాలు ఆదరిస్తున్నారు. సెల్ఫీ లు , ఫోటోలు , వీడియోలు తీసుకుంటున్నారు. ఈరోజు బాగు పండుగ పురస్కరించుకొని చిన్న పిల్లలందరికీ భోగిపళ్లు ఉత్సవం నిర్వహించడం జరిగింది.శ్రీమతి తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం సంక్రాంతి పాటలు అలరించాయి, శ్రీమతి రేణుక ప్రభాకర్ శిష్య బృందం"గోదా కళ్యాణం" , శ్రీ వాసుదేవ రావు బృందం "పాతాళ భైరవి" సురభి నాటకం ఎంతగానో ఆకట్టుకుంది.





# ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణం మహోత్సవం

**హాజరైన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండల్ బాలాజీ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ధనరాశి కొండపై వెలసిన శ్రీ రాధాకృష్ణ స్వామి వారి దేవాలయంలో ఆలయ వ్యవస్థాపకులు శ్రీ రామవత్ బిచ్యా నాయక్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య గోదా రంగనాయకుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. ఆలయ అభివృద్ధికి మరియు ప్రత్యేక పూజ కార్యక్రమాలకు సహకరిస్తున్న భక్తులందరిని అభినందించారు. భక్తులందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మూడ అశోక్,నవీన్ నాయక్,రవి నాయక్,పాండు నాయక్,ధర్మా నాయక్,సేవ్య నాయక్,జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డి టోర్నమెంట్ లో జెర్సీ స్పాన్సర్ చేసిన ఓడేటి లక్ష్మారెడ్డి



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి** పీపీ స్తంభంపల్లి గ్రామంలో కీ" శే" పసుల రామయ్య స్మారక జిల్లా స్థాయి కబడ్డి టోర్నమెంట్ లో భాగంగా 007 టీమ్ కెప్టెన్ తలారి రాజేందర్ మరియు టీమ్ కి జెర్సీ స్పాన్సర్ చేసిన ఓడేటి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇట్టి కార్యక్రమములో మహా ముత్తారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగమల దుర్గయ్య, మహా ముత్తారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ యాదవ్ మార్క్ రాము గౌడ్ పీపీ స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ జంగిడి కీర్తన శ్రీనివాస్ క్రీడాకారుల మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మల్లన్న స్వామికి అభిషేకం

**మోత్కూర్,జనవరి 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జటంగిబావిలో శ్రీమల్లన్న ,కేతమ్మ,మేడలమ్మ లకు భోగి పండుగను పురస్కరించుకుని పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. భక్తులు,గ్రామస్థులు ప్రత్యేక పూజలు జరిపారు. స్వామి అమ్మ వార్లకు నైవేద్యం సమర్పించి తమ కుటుంబాలను, పాడి పంటలను చల్లంగా చూడాలని పూజలు చేశారు. పూజా కార్యక్రమాలు మోత్కూర్ ప్రదీప్ శర్మ నిర్వహించారు. పెద్ద గొల్ల జటంగి మల్లయ్య,సారి వీరబోయిన గట్టయ్య,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

-చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి...
-వికసిత్ భారత్ అదిష్టాన్ బిల్లు -2025 వెనక్కి తీసుకోవాలి..
-విద్యాకేంద్రీకరణ చేస్తూ పేదలకు విద్యను దూరం చేసేలా మోదీ విధానాలు..
-తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి...
-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు




**చౌటుప్పల్. జనవరి14. క్రైమ్ మిర్రర్:**దేశంలో వికసిత్ భారత్ శిక్షా అదిష్టాన్ బిల్లు -2025 వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు హాజరై మాట్లాడుతూ... దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యను పేద దళిత, గిరిజన, ఆదివాసీలకు చదువును దూరంచేసేందుకు జాతీయ విద్యావిధానం తీసుకుని వచ్చారని తెలిపారు. ఎన్ఈపి పేరుతో దేశంలో సుమారు 1లక్ష పాఠశాలలు మూసివేసి, 2.80 లక్షల టీచర్ పోస్టులను నింపకుండా పాఠశాల విద్యను ప్రైవేటు పరం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. విద్యలో కార్పోరేటీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణ విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. ఉన్నత విద్యలో వికసిత్ భారత్ శిక్షా అదిష్టాన్ బిల్లు పేరుతో విద్యా కేంద్రికరణ కోసం రాష్ట్రాల హక్కులు కాలరాసి రాష్ట్రాలతో కనీసం సంప్రదింపులు చేయకుండా వారి హక్కులు లాక్కుందని విమర్శించారు. ఈ బిల్లు అంశాలను చూస్తే విద్యరంగం అంతా ఒకే గోదుగు క్రిందకు తెచ్చి యూజీసీ, ఎన్సీఈఆర్టీ , ఏఐసిటిఈ సంస్థలను రద్దు చేసి హెచ్.ఈ.సి.ఐ ఏర్పాటు చేసి కేంద్రీకరణ చేయడమే లక్ష్యంగా ఉందన్నారు. ఈ బిల్లు వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో జాతీయవిద్యావిధానం అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియామించాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉన్నటువంటి గురుకులాలకు సొంతభవనం నిర్మించాలని,అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్ భవనాలు పూర్తిగా శిథిలా వ్యవస్థలో ఉన్నాయని వాటికి నూతన భవనాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, మండల నాయకులు శ్రవణ్ రెడ్డి,వరుణ్,విక్రమ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు విజయవంతం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కీర్తిశేషులు బీసు లక్ష్మమ్మ నర్సయ్య గౌడ్ల జ్ఞాపకార్థం వారి కోడలు కుమారుడు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ల సహకారంతో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో మొదటి రోజులో భాగంగా భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలకి ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలు విజయవంతంగా ముగియడం జరిగింది.ఇట్టి ముగ్గుల పోటీలలో పాల్గొని గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ప్రభుత్వ విప్ మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,నేతాజీ యువజన మండలి అధ్యక్ష కార్యదర్శులు దొంతర బోయిన మురళీకృష్ణ,యాస మహేందర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్,పోతగాని మల్లేష్, దొంతరబోయిన భాస్కర్, ప్రతికంఠం శాంతన్ రాజు,మాజీ కార్యదర్శులు ఆరే వెంకన్న, ఎలిమినేటి మురళి కృష్ణ,మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ దొంతర బోయిన నవ్య భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్,అఖిలపక్ష నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, సోముల వెంకట్ రెడ్డి,యాస ఇంద్రారెడ్డి,అఖిలపక్ష నాయకులు, వార్డు సభ్యులు,నేతాజీ యువజన మండలి సభ్యులు, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు,మహిళలు, ఆడపడుచులు పాల్గొనడం జరిగింది.

# శేరిలింగంపల్లి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు...

టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్యామ్లేట్ లక్ష్మణ్....



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ "సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా శుభం జరగాలని కోసం... భోగి మొదలు, కనుమ పదిలం మీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని టిఆర్ఎస్ సీనియర్ లక్ష్మణ్. కోరారు మంజా వాడకంలో జాగ్రత్తలు: మంజా వాడటం వల్ల పక్షులు, జంతువులు, మనము అనే తేడా లేదు, అందరికీ ప్రమాదమే! – మంజా వాడితే పక్షుల గొంతు, తెగిపోతాయి. మంజా నైలాన్తో తయారవుతుంది, అది పర్యావరణానికి కూడా హానికరం. మంజా వాడకుండా, పత్తి తాడు లేదా సహజ పీచుతో తయారైన తాడు వాడండి. నా తోటి పత్రిక మిత్రులకి,రాజకీయ నాయకులుకి, వ్యాపారవేతలకు నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు.



# వైభవంగారంగనాథ స్వామి కళ్యాణోత్సవం

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం), జనవరి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గ్రామం వెంకటాపురంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు బ్రాహ్మణులు వేద మంత్రోచ్ఛరణలతో రంగనాథస్వామివారి కళ్యాణోత్సవం కళ్యాణతంతును కమనీయంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ కర్రే కరుణాకర్ మాధవి, వెంకటాపురం గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు, మండలంలోని వివిధ గ్రామాల యువకులు, అధిక సంఖ్యలో భక్తులు,బోయిని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు...

కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల ప్రేమ్ కుమార్ యాదవ్...

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ "సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా శుభం జరగాలని కోసం... భోగి మొదలు, కనుమ పదిలం మీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల ప్రేమ్ కుమార్ యాదవ్. కోరారు..మంజా వాడకంలో జాగ్రత్తలు... మంజా వాడటం వల్ల పక్షులు, జంతువులు, మనము అనే తేడా లేదు, అందరికీ ప్రమాదమే! – మంజా వాడితే పక్షుల గొంతు, తెగిపోతాయి. మంజా నైలాన్తో తయారవుతుంది, అది పర్యావరణానికి కూడా హానికరం. మంజా వాడకుండా, పత్తి తాడు లేదా సహజ పీచుతో తయారైన తాడు వాడండి. నా తోటి పత్రిక మిత్రులకి,రాజకీయ నాయకులుకి, వ్యాపారవేతలకు నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు.

# గ్రామపంచాయతీ పాలకవర్గానికి పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిరు సన్మానం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఇటీవల నూతనంగా ఎన్నికైనటువంటి ఆత్మకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి-చందర్ గౌడ్ మరియు ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,వార్డ్ మెంబర్లు, పైల ప్రసన్న,గడ్డం సతీష్,నాతి శంకరమ్మ, లోడి సోములు, బూడిద శేఖర్, ఎలాగందుల సైదులు,గట్టు విశాల్,రంగ సంధ్యారాణి, రాగటి మత్స్యగిరి,సోముల రజితలకు పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల స్వామి,సభ్యులు సామ ఇంద్రారెడ్డి,బత్తిని సతీష్,ఆరే వెంకన్న,గుండెగాని వెంకన్న,గూడపూరి మహేష్, తవిటి మచ్చగిరి,గడ్డం నరేష్, మల్లం సూర్యప్రకాష్,పారుపల్లి ప్రణయ్,పాల్గొన్నారు.

# పూలే అవార్డు గ్రహీతకి ఘన సన్మానం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** భద్రకాళి సమేత వీరభద్రస్వామి సేవా సమితి వ్యవస్థాపకురాలు కాసుల అనసూయ రెండవ వర్ధంతి సందర్భంగా మంగళవారం కాసుల అనసూయ, వెంకటేశం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోషల్ వర్కర్ వరలక్ష్మిని ఘనంగా సన్మానం చేసారు. ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది కాసుల వినోద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూలే అవార్డు తీసుకున్న వరలక్ష్మిని అభినందించి ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించడాన్ని ప్రశంశించారు. ప్రముఖ అధ్యాత్మిక వేత్త కాకునూరి సూర్య నారాయణ మూర్తి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఉదయమే మేల్కొని వ్యాయామం, చదువుతో పాటు ధ్యానం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సమయాన్ని కేటాయించి వారిని మంచి మార్గలో పయనించేలా చూడాలని, అలాగే సోషల్ వర్కర్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు ధర్మేందర్, ప్రసాద్, వరలక్ష్మి, రాజశేఖర్, గణేష్ నాయక్, ఉదయ్ కుమార్, భాస్కర్ రెడ్డి, శ్యామ్లను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సింపోజియంలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. వర్షిక, వర్ణిక, విశాల్, వరుణ్, అనన్య, మిథున్, శృతిక లు బహుమతులు పొందారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సూర్యప్రకాష్, ట్రస్ట్ చైర్మన్ కాసుల మల్లికార్జున్, నర్రా విజయభారతి, శ్వేత, స్రవంతి, స్వాతి, లక్ష్మీ, వందన, సంజన, శారద, అండాలు, రాణి, చందు, సతీష్, రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసిన ఇ.ఎల్. వి భాస్కర్



**చౌటుప్పల్.జనవరి 14. క్రైమ్ మిర్రర్ :** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా, సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ గెలుపు కోసం ఇఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో పాఠశాలలో కేవలం ఒకే గది ఉండటం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సర్పంచ్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన ఆయన, సౌజన్య రాజుగౌడ్ గెలిచిన నెల రోజుల్లోపు పాఠశాల భవన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.ఆ మాటను నిలబెట్టుకుంటూ భవన నిర్మాణ పనులకు బుధవారం అయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు లేక పేదవారు అప్పులు చేసి మరీ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపించే దుస్థితి మారాలన్నారు. పేద విద్యార్థుల చదువు కోసం తన వంతు సాయం చేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ భవనం పూర్తయిన తర్వాత అల్లందేవిచెర్వుతో పాటు నాగవారిగూడెం,గొల్లగూడెం గ్రామస్థులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపాలని ఆయన కోరారు.ఇక్కడ మెరుగైన విద్య అందేలా సర్పంచ్, ఎంఈఓ బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ మాట్లాడుతూ... చెప్పిన సమయానికే పాఠశాల భవనం పనులు ప్రారంభించడం అభినందనీయమన్నారు. అల్లందేవిచెర్వు, నాగవారిగూడెం, గొల్లగూడెం గ్రామాల విద్యార్థులకు ఎంతగానో లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ ఇరగదిండ్ల అశోక్,సర్పంచుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు ఉప్పల రమేష్ గౌడ్, కత్తుల వాసు, ముక్కర్ల కవిత స్వామి యాదవ్, కిరణ్, కట్కూరి భాస్కర్ గౌడ్, ఎలిజాల శీను,వివిధ పార్టీల నాయకులు సంపతి సుధాకర్ రెడ్డి,సుర్వి సురేష్ గౌడ్, ఏర్పుల రాజేష్, గుండు జంగయ్య గౌడ్, వార్డు సభ్యులు వంటల సువర్ణ,సుర్వి కృష్ణవేణి, సుర్వి వినోద్ కుమార్ గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

**చౌటుప్పల్.జనవరి 14. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి 15వ వార్డులో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్ మాట్లాడుచూ... మహిళల పట్ల రోజు రోజుకు దాడులు జరుగుతున్నా కానీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వములు నిర్లక్ష్య మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో ముందుండాలని తెలిపారు. ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు మొదటి, ద్వితీయ బహుమతుల ను అందించారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహ,ఎండి పాషా, జంగయ్య,శివా,విఘ్నేష్ కాలనీ నివాసులు పాల్గొన్నారు.

# ఫెడరేషన్ అఫ్ కాలనీస్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో భోగి సంబరాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలుగు ప్రజలకు అతి ప్రధానమైన పండుగ సంక్రాంతి, ఇందులో తొలి రోజు జరుపుకునే భోగి పండుగను బుధవారం నాడు ఫెడరేషన్ అఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేకువజామునే జిల్లెలగూడ డివిజన్ గాయత్రి నగర్ ఎక్స్ రోడ్ న్యూ లైబ్రరీ చౌరస్తా యందు భోగి మంటలు వేశారు. జిల్లెలగూడ, మీర్పేట్, ప్రశాంతి హిల్స్ డివిజన్ ప్రజలకి భోగి, సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపిన ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ వంటేరు నర్సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫెడరేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, ట్రెజరర్ నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రావు, శాంత మూర్తి, ప్రేమ్ చంద్రారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరిబాబు, లీగల్ సెల్ అడ్వకేట్ విజయలక్ష్మి నాయుడు, సభ్యులు సత్యం, శ్రవణ్, కిరణ్, జ్ఞానేశ్వర్ చారి, బాలస్వామి, వీరరాజు, సత్యనారాయణ, రామకృష్ణ, మరియు రామాలయ టెంపుల్ నుండి సునీత ఆధ్వర్యంలో భజన మండల టీం భక్తులు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.



# మీరెందుకు పేర్లు మార్చారు..?

**ప్రజల జీవితాల్లో మార్పు అంటే ఇదేనా?**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**

**పెగడపల్లి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చినంత మాత్రాన పేదల బతుకులు మారుతాయా ప్రజల జీవితంలో మార్పు వస్తుందా అని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు  హాస్యస్పదంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు మార్పు రావాలి కాంగ్రెస్ కావాలి అంటూ ఊదరగొట్టిన పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. పేరు మార్చినంత మాత్రాన ఏం ప్రయోజనం ఉండదన్న పీసీసీ అధ్యక్షులు టీఎస్ ను టిజీగా ప్రగతి భవన్ ను ప్రజాభవన్ గా బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన తెలంగాణ తల్లి విగ్రహం కల్వకుంట్ల కవితను పోలి ఉందని అట్టి విగ్రహాన్ని తొలగించి సోనియా గాంధీ రూపంలోకి మార్చడం కాకతీయుల కాలంలో రెడ్లకు వ్యతిరేకంగా ప్రతాపరుద్రుడు పోరాడాడని కాకతీయ కళాతోరణంతో కూడిన రాజముద్రను మార్చడం ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదని తుపాకి గొట్టంతోనే రాజ్యాధికారం సాధ్యమని వేలాది మందిని పొట్టన పెట్టుకున్న గద్దర్ పేరు మీద నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా బతుకమ్మ చీరలను ఇందిరమ్మ చీరలుగా అన్నపూర్ణ క్యాంటిన్లను ఇందిరమ్మ క్యాంటిన్లుగా పేర్లు మార్చితే తెలంగాణలోని



ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు వచ్చిందో పీసీసీ అధ్యక్షులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి గురించి నిజాంబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ గారిని ప్రశ్నించిన పీసీసీ అధ్యక్షులు హైదరాబాదు నుండి బయలుదేరి నిజామాబాద్ వచ్చేవరకు ఇలాంటి గతుకులు లేకుండా ప్రయాణం చేస్తున్నారో గుర్తెరగాలని హితవు పలికారు. గాంధీ పేరు మార్చితే నకిలీ గాంధీలు తమ ఉనికిని ఎక్కడ కోల్పోతారోనని గ్రహించిన కాంగ్రెస్ నాయకులు విమర్శించడం మానుకోవాలని అన్నారు. రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై చలాన్లు పడ్డ వెంటనే బ్యాంకు నుండి డబ్బులు ఆటోమేటిక్ గా కట్ అయ్యేవిధంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు వింటే దారి దోపిడి దారులు గుర్తుకు వస్తున్నారని ఏద్దేవాచేశారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య, కార్యదర్శి కడారి జనార్దన్ దళిత మోర్చా మండల అధ్యక్షులు తడగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మకర జ్యోతి దర్శనం మహాభా గ్యం

. ముందు గా ఎమ్మెల్యే దంపతులు అ య్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం ప్రత్యేకంగా ఏ ర్పాటు చేసిన స్క్రీన్ లో శబరి మలలో దర్శనమిచ్చే మకర జ్యోతిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ అయ్యప్ప దీక్ష అంటే ఎంతో కఠోరమైన దీక్ష అని పే ర్కొన్నారు. అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు ప్రజలపై ఉం డాలని వేడుకున్నామన్నారు.







# ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**చౌటుప్పల్.జనవరి14. క్రైమ్ మిర్రర్ :** ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఈ సందర్భంగా తెలుగువారి  పండుగ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు సరికొత్త విజయాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ప్రజల కష్టాలన్నీ తీరిపోయి సిరిసంపదలతో భోగభాగ్యాలతో తులతూగాలన్నారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన  తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతిని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**-చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్**

**చౌటుప్పల్.జనవరి14. క్రైమ్ మిర్రర్ :** ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఈ సందర్భంగా తెలుగువారి  పండుగ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు సరికొత్త విజయాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ప్రజల కష్టాలన్నీ తీరిపోయి సిరిసంపదలతో భోగభాగ్యాలతో తులతూగాలన్నారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన  తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతిని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# వేసవిలో నిరంతర త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు రూ పొందించాలి

రానున్న వేసవికాలంలో ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ లోని ప్రాజెక్టు అధికారి చాంబర్ లో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రా మీణ నీటిపారుదల శాఖ అధి కారులు, విద్యుత్ డి.ఈ., ఎ. ఈ.లు, ఉట్నూర్ మండల కేం ద్రంలోని పంచాయితీ కార్యద ర్శులు, హ్యాబిటేషన్ల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లతో నీటి సమస్య, గ్రామ పరిశుభ్రత, అంతర్గత రహదారుల మర మ్మతులు, విద్యుత్ సమస్య లపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రా జెక్టు అధికారి మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో నీటి స మస్యలను గుర్తించి వేసవిలో ప్రజలకు త్రాగునీరు అందు బా టులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వి ద్యుత్ సరఫరాలో అంతరా యం, సంబంధిత సమస్యలను గుర్తించి వెంటనే మరమ్మత్తు చ ర్యలు చేపట్టాలని, వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే విధంగా అధికా రులు పర్యవేక్షించాలని తెలి పారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేప ట్టాలని, గ్రామాలలోని అంత ర్గత రహదారులు, మురుగు కాలువలు, నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చ ర్యలు తీసుకోవాలని పంచా యతీ కార్యదర్శులను ఆదేశిం చారు. పివిటిజి గ్రామాలలో అ వసరమయ్యే బోర్ వెల్ మం జూరు అయ్యే విధంగా చూస్తా మని తెలిపారు. దెబ్బతిన్న గ్రా మపంచాయతీ రహదారుల మరమ్మత్తులను చేపట్టాలని శాఖ అధికారులకు తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవ సరమైన చర్యలు చేపట్టాలని అధికారుఅబశ్రీశ్రీ లకు సూచించారు. ఈ కార్య క్ర మంలో సంబంధిత అధికారు లు తదితరులు పా ల్గొన్నారు.